క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేసే ప్రాంతాలు ఇవే..

చిలకలూరిపేట: పట్టణంలోని విద్యుత్ 11కేవీ ఫీడర్ మరమ్మతుల్లో భాగంగా పట్టణంలోని పలు ప్రాంతాలలో శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ డీఈఈ ఆర్ అశోక్‌కుమార్ తెలిపారు. పట్టణంలోని రూరల్ పోలీసు స్టేషన్‌రోడ్డు, గుర్రాలచావిడి, వేలూరు డొంక, రూత్‌డైక్‌మెన్ కాలనీ, తూర్పు మాలపల్లె ప్రాంతాలలో సంబంధిత వేళల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

దాతల సహకారం అభినందనీయం



శావల్యాపురం: ప్రభుత్వ పాఠశాలలు బలోపేతానికి దాతలు సహకారం అభినందనీయమని వేల్పూరు జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ మహబూబ్ సుభాని అన్నారు. శుక్రవారం మండలంలోని వేల్పూరు గ్రామం జడ్పీ ఉన్నత పాఠశాల్లోని విద్యార్థులకు నోట్ పుస్తకాలు, విద్యాసామగ్రి, దూరపు ప్రాంతాల నుంచి నడిచి వచ్చే విద్యార్థులకు సైకిళ్ళు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ దాతల సహకారాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని మంచి ఫలితాలు సాధించాలన్నారు. పూర్వ విద్యార్థులు తమవంతు సాయం చేశారన్నారు. పాఠశాల్లోని సోషల్ ఉపాధ్యాయులు చాగంటి శ్రీనివాసరావు విద్యార్థులు విద్యాసామగ్రి వితరణ చేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు కాకుమాను రాజేష్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్కూల్ గేమ్స్‌లో లయోలా విద్యార్థుల ప్రతిభ



వినుకొండ(నూజెండ్ల): స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో డిసెంబరు 12,13,14 తేదీల్లో నరసరావుపేటలోని కోడెల స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పట్టణానికి చెందిన లయోలా స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనపరిచినట్లు ప్రధానోపాధ్యాయులు ఫాదర్ రవి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలకు చెందిన పి.చాంద్‌వలి అండర్-17 విభాగం షార్ట్‌పుట్‌లో రాష్ట్రస్థాయిలో 3వ స్థానం సాధించగా, ఆర్ తేజఅశ్విన్ అండర్ -17 విభాగం 400 మీటర్ల హర్డిల్స్ పరుగుపందెంలో రాష్ట్రస్థాయిలో 3వ స్థానం కైవసం చేసుకున్నాడు. అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో గెలుపొందిన విద్యార్థులను ఎంఈవో సయ్యద్ జఫ్రుల్లా, కరస్పాండెంట్ ఫాదర్ జ్ఞానదేవన్, వార్డెన్ మరియా జోసెఫ్, ఫాదర్ జ్ఞానశేఖరన్, వ్యాయా ఉపాధ్యాయులు పి.యలమంద, బి.కొండలు, ఉపాధ్యాయులు అభినందించారు.

నిరుపేదలకు నిత్యావసర వస్తువుల పంపిణీ



వినుకొండ(నూజెండ్ల): బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో స్థానిక శ్రీ గుంటి ఆంజనేయ స్వామి దేవస్థానంలో ఆరుగురు నిరుపేద బ్రాహ్మణులకు బియ్యం, సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు భాగవతుల రవికుమార్ మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా సంఘం తరఫున సేవా కార్యక్రమాలు నిర్వర్తిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు భాగవతం జనార్థనాచార్యులు, మంత్రిరాజు సత్యనారాయణ, గాలి శ్రీనివాసరావు, నారాయణం ఆనందాచార్యులు, కన్నెగంటి వెంకయ్య శర్మ, పుట్టంరాజు నారాయణ, భువనగిరి సుబ్రహ్మణ్యం, అప్పరాజు నాగేశ్వరరావు, అన్నాప్రగడ వెంకటేశ్వరరావు, కన్నెగంటి సూరిబాబు, దిలీఫ్, నేరెళ్ల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారం



నరసరావుపేట రూరల్: ఇస్సప్పాలెంలో వేంచేసియున్న శ్రీ మహంకాళి అమ్మవారి దేవస్థానం నూతన పాలక మండలి ప్రమాణ స్వీకారం నిర్వహించారు. ఆలయ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో నూతన ధర్మకర్తల మండలి చైర్మన్‌గా కొత్త సాంబశివరావు (వీఎస్‌పీ), సభ్యులుగా కాకుమాను వెంకట బదరీనారాయణ, బుసా సుబ్రహ్మణ్యేశ్వరరావు, నంద్యాల మాధవీ దేవి, ఆలపాటి ప్రసాదరావు, దరువూరి రజని, అట్లూరి శ్రీనివాసరావు, అల్లంశెట్టి అలివేలమ్మ, మేడా అలివేలు, ఎక్స్ అఫీషియో సభ్యులుగా నండూరి కాలికృష్ణలు ప్రమాణ స్వీకారం చేశారు. ఈఓ టి.సుధాకరరెడ్డి నూతన పాలకమండలి సభ్యులు చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ట్రస్ట్‌బోర్డు సభ్యుల ప్రమాణ స్వీకారం అనంతరం చైర్మన్‌గా కొత్త సాంబశివరావును సభ్యులు ఎన్నుకున్నారు.

జగనన్న సారథ్యంలోనే ప్రతి కుటుంబానికీ లబ్ధి

- మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్ రెడ్డినే ఎన్నుకోవాలి
- వై ఏపీ నీడ్స్ జగన్‌లో కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి
- పార్టీ జెండాలు, బ్రోచర్లు ఆవిష్కరణ
- సచివాలయాల్లో సంక్షేమం, అభివృద్ధి డిస్‌ప్లే బోర్డుల ఆవిష్కరణ



బ్రోచర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి, ఉద్యోగులు, నాయకులు

నరసరావుపేట: ప్రభుత్వం ద్వారా ప్రతి కుటుంబానికి ప్రయోజనం కలగాలంటే రాష్ట్రానికి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సూచించారు. శుక్రవారం పట్టణంలోని ప్రకాష్‌నగర్ 11, 13 వార్డుల్లో నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయా వార్డుల పరిధిలో వైఎస్సార్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. పార్టీ జెండాలను ఆవిష్కరించారు. గత నాలుగున్నేరళ్లుగా వార్డుల్లో అందజేసిన సంక్షేమం, నిర్వహించిన అభివృద్ధి పనుల వివరాలతో కూడిన డిస్‌ప్లే బోర్డులను ఆవిష్కరించారు. ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రి జగనే కావాలనే బ్రోచర్లను ఆవిష్కరించారు. ఈసందర్భంగా 11వ వార్డు సచివాలయంలో వార్డులకు చెందిన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. 11వ వార్డులో రూ.14.60 కోట్ల సంక్షేమం, అభివృద్ధి చేయగా, రూ.1.08 కోట్లతో మరమ్మతు పనులు చేశామన్నారు. అలాగే 13వ వార్డులో రూ.9.45 కోట్ల సంక్షేమం, అభివృద్ధి చేయగా రూ.34.40 లక్షలతో మరమ్మతు పనులు చేపట్టి పూర్తిచేశామన్నారు. అరవై అడుగుల రోడ్డు, రిక్షాసెంటర్, రిజిస్టార్ ఆఫీస్, స్టేట్ బ్యాంక్, పోస్టాఫీసు, స్వామి స్కూల్ ఎదురు, అంధుల స్కూల్, డీఎస్పీ బంగ్లా పరిసర ప్రాంతాల పరిధిలో రూ. 24.05 కోట్ల సంక్షేమం అభివృద్ధి చేశామన్నారు. సీఎం జగన్ ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి నేటి వరకు కుల, మత పార్టీలు చూడకుండా ప్రతి ఇంటా సంక్షేమ పథకాలను అందించారని చెప్పారు. ఆయన ముఖ్యమంత్రిగా కొనసాగితేనే సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు. కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యేకు ఆయా వార్డుల ఇన్‌చార్జ్‌లు, పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం.రామ్మోహన్, జిల్లా పట్టణ అభివృద్ధి మండలి చైర్మన్ మిట్టపల్లి రమేష్, ముదిరాజు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్లు ఈయం.స్వామి, ఎస్.సుజాతాపాల్, మాజీ కౌన్సిలర్ విజయభారతి, ఎస్‌సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గంటెనపాటి గాబ్రియేలు, పట్టణ గృహసారథుల కన్వీనర్లు మద్దిరెడ్డి నరసింహారెడ్డి, ఎస్‌కే ఆంజనేయులు, వార్డు ఇన్‌చార్జి సానికొమ్ము రమణారెడ్డి, శ్రీనివాసరెడ్డి, నాయకులు షేక్ ఫరీదు, సానికొమ్ము కోటిరెడ్డి, కాపులపల్లి ఆదిరెడ్డి, హాలీవుడ్‌రఘు, సర్దార్, సచివాలయ ఉద్యోగులు, గృహసారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

మనందరి లక్ష్యం వైఎస్సార్ సీపీ ఘన విజయమే

- నియోజకవర్గంలో పార్టీకి తిరుగులేదని నిరూపించాలి
- కష్టపడేవారికి సముచిత స్థానం
- వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు



మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు

చిలకలూరిపేట: మనందరి లక్ష్యం రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ఘన విజయం సాధించటమేనని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు చెప్పారు. పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మున్సిపల్ కౌన్సిలర్లు, పార్టీ ముఖ్య నాయకులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024లో విజయమే పరమావధిగా పార్టీకి తిరుగులేని మెజార్టీతో గెలిపించాలని పిలుపు నిచ్చారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి విడదల రజిని తనపై ఎంతో నమ్మకం ఉంచి నియోజకవర్గ సమన్వయకర్తగా నియమించడం గొప్ప బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని... పార్టీ కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికీ సముచిత న్యాయం చేకూరిస్తానని హామీ ఇచ్చారు. పట్టణంలో సమస్యలన్నీ యుద్ధ ప్రాతిపదికన పరిష్కరిస్తానని... ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన అన్యాయాలు, అరాచకాలు, అక్రమాలు ఇంటింటికీ తెలియజేయాల్సిన బాధ్యత నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. కార్యక్రమంలో విడదల గోపీనాథ్, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, వైస్ చైర్మన్లు వలేటి వెంకటేశ్వరరావు, కొలిశెట్టి శ్రీనివాసరావు, రాష్ట్ర ముస్లిం కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ దరియావలి, పార్టీ పట్టణ అధ్యక్షులు క్లస్టర్ -1 పఠాన్ తలహాఖాన్, క్లస్టర్ -2 విడదల కమలేంద్ర, నాయకులు పోలిశెట్టి మస్తాన్‌రావు, బేరింగ్ మౌలాలి, నాయుడు వాసు, సాపా సైదావలి, తియ్యగూర అంజిరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

బాధ్యులందరూ గెలుపు కోసం కష్టపడాలి

మైనార్టీసెల్ రాష్ట్ర కార్యదర్శి ఖాదర్ బాషకు సూచించిన ఎమ్మెల్యే గోపిరెడ్డి



ఎమ్మెల్యే గోపిరెడ్డిని సత్కరించిన ఖాదర్‌బాష, నాయకులు, కార్యకర్తలు

నరసరావుపేట: పార్టీ బాధ్యులుగా నియమితులైన వారందరూ రాష్ట్రంలో మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యేందుకు కష్టపడి పనిచేయాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గ మైనార్టీసెల్ అధ్యక్షుడైన షేక్ ఖాదర్‌బాషను పార్టీ అధ్యక్షుడు, సీఎం జగన్ మైనార్టీ విభాగ రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు శుక్రవారం పార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డిని కలిసి దుశ్శాలువతో సత్కరించి కృతజ్ఞతలు తెలియచేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ స్థాపించిన నాటి నుంచి పార్టీలో నిబద్ధతో పనిచేస్తూ క్రమశిక్షణ గల నాయకుడిగా, నియోజకవర్గంలో పార్టీని అభివృద్ధి పథంలో నడిపిస్తూ కార్యక్రమాల్లో పాల్గొంటూ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజా నాయకుడిగా బాష పేరు తెచ్చుకున్నాడన్నారు. ఈ మేరకు శుభాకాంక్షలు తెలిపారు. బాషా మాట్లాడుతూ తనకు పదవి ఇచ్చినందుకు సీఎం జగన్‌కు, ఎమ్మెల్యేకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. పార్టీ ముఖ్య నాయకులు, మైనార్టీ సోదరులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ జిల్లా డాక్టర్ల విభాగ కమిటీ అధ్యక్షుడిగా నాగభూషణ్‌రెడ్డి

కమిటీలో పలువురు డాక్టర్లు నియామకం

నరసరావుపేట: పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు జిల్లాకు చెందిన పలువురు డాక్టర్లను వైఎస్సార్‌సీపీ జిల్లా డాక్టర్ల విభాగ కమిటీలో నియమిస్తూ కేంద్ర పార్టీ కార్యాలయం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు జిల్లా అధ్యక్షులుగా సత్తెనపల్లికి చెందిన జి.నాగభూషణరెడ్డిని నియమించగా, ఉపాధ్యక్షులుగా కె.శ్రీనివాసరెడ్డి, కె.ఫణిభార్గవ్, దిలీప్ కుమార్ (నరసరావుపేట), బి.వెంగళరెడ్డి (గురజాల) నియమితులయ్యారు. ప్రధాన కార్యదర్శులుగా ఎస్.మధుసూదనరెడ్డి (మాచర్ల), షేక్ రహంతుల్లా, పి.వేణుగోపాలరెడ్డి, ఎం.చంద్రకిరణ్‌రెడ్డి, ప్రదీప్‌రెడ్డి (నరసరావుపేట) నియమితులయ్యారు. అలాగే సెక్రటరీలుగా గుర్రం రాజశేఖరరెడ్డి, రాజశేఖరరెడ్డి (మాచర్ల), షేక్ మహమద్ షరీఫ్ (సత్తెనపల్లి), రత్నసాగర్‌రెడ్డి (నరసరావుపేట) నియమించారు. సంయుక్త కార్యదర్శులుగా షేక్ బాబు, శ్రీను, శ్రీకాంత్, పిచ్చిరెడ్డి (సత్తెనపల్లి), ఎం.వెంకయ్య, డి.పోలిరెడ్డి, షేక్ సుభాని, ఎస్ ఆంజనేయులు (మాచర్ల) నియమితులయ్యారు.

వలంటీర్ల సేవ స్వచ్ఛమైనది

ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు



నూతన సంవత్సర కానుకలను అందజేస్తున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

వినుకొండ(నూజెండ్ల) : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేశంలో ఎక్కడా లేనివిధంగా వలంటీర్ వ్యవస్థను ప్రవేశపెట్టారని, వలంటీర్లు స్వచ్ఛందంగా సేవ చేస్తూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళుతున్నారని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు తెలిపారు. పట్టణంలోని కారంపూడి రోడ్డులో బొల్లా బ్రహ్మనాయుడు కన్వెన్షన్ హాల్‌లో వినుకొండ రూరల్ మండలంలోని అన్ని సచివాలయాల కన్వీనర్లు, వలంటీర్లు, గృహసారథుల ఆత్మీయ సమావేశం శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో వినుకొండ రూరల్ మండలస్థాయి నాయకులు, కార్యకర్తలు, వలంటీర్లు, గృహసారథులు, కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

మురుగు సమస్యకు పరిష్కారం



మురుగు నీటితో ఇబ్బందికంగా ఉన్న వీధి



బాగు చేసిన తర్వాత ఇలా

యడ్లపాడు: మండలంలోని ఉప్పరపాలెం గ్రామం ఎస్సీకాలనీలో ఇళ్ల నివాసాల మధ్య మురుగునీరు నిలిచి ఉంది. పంచాయతీ పరిధిలో మార్గం కాకున్నా స్థానిక ప్రజల ఇబ్బందులు దృష్టిలో ఉంచుకుని గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులు పల్లపు రవి చొరవతో జేసీబీ ద్వారా సదరు మార్గం జంగిల్ క్లియరెన్స్, రోడ్డు పక్కగా మురుగు నీరుపోయే విధంగా కచ్చా కాలువను తవ్వించారు. దీంతో తన సొంత నిధులు వెచ్చించి సమస్యకు పరిష్కారం చూపడంతో కాలనీ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ముమ్మరంగా పంట నష్టంపై అంచనాలు

నాదెండ్ల: మండలంలోని 16 సచివాలయాల పరిధిలో మిచాంగ్ తుఫాను కారణంగా వాటిల్లిన పంట నష్టంపై అంచనాలు రూపొందించే కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతోంది. ఈ నెల 5,6 తేదీల్లో భారీ వర్షాలు కురిసి పంటలు నీట మునిగి అన్నదాతలు నష్టపోయారు. దీంతో ప్రభుత్వం చురుగ్గా పంటనష్టం వివరాలు అందించాలని అధికారులను ఆదేశించటంతో ఈ నెల 7 నుంచి ముమ్మరంగా నష్ట వివరాల నమోదు కార్యక్రమం కొనసాగుతోంది. ఈ నెల 18తో నమోదు ప్రక్రియ ముగియనుంది. తుది వివరాలను ఈ నెల 22న ఆయా సచివాలయాల పరిధిలో సోషల్ ఆడిట్ అనంతరం జాబితాను డిస్‌ప్లే చేసి, మిగిలిపోయిన రైతులుంటే ఫిర్యాదుల ద్వారా వివరాలు నమోదు చేయనున్నారు. శనగ పంట సుమారు 600 హెక్టార్లు సాగుకాగా పూర్తిగా దెబ్బతింది. పొగాకు 60 హెక్టార్లు, వరి 5 హెక్టార్లు, కంది 6 హెక్టార్లు, మినుము 2 హె, మొక్కజొన్న, మిర్చి, పండ్లతోటలకు నష్టం వాటిల్లింది. సంక్రాంతి నాటికి నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం అందించే అవకాశం ఉందని ఏవో హరిప్రసాద్ తెలిపారు.

జాతీయస్థాయి స్కూల్‌గేమ్స్‌కు కేబీఆర్ విద్యార్థి

నరసరావుపేట ఈస్ట్: కాసు బ్రహ్మానందరెడ్డి విద్యాసంస్థల జూనియర్ కళాశాల విద్యార్థి షేక్.రోషన్‌జమీర్ జాతీయస్థాయి స్కూల్ గేమ్స్ పోటీలకు ఎంపికై నట్టు కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్.వి.నాగిరెడ్డి శుక్రవారం తెలిపారు. ఈనెల 12 నుంచి 14వతేది వరకు డీఎస్ఏ స్టేడియంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో రోషన్‌జమీర్ అండర్-19 డిస్కస్‌త్రో పోటీలో ద్వితీయస్థానం సాధించి జాతీయస్థాయికి ఎంపికైనట్టు వివరించారు. జాతీయస్థాయిలో ఈనెల 24, 25తేదీలలో మహారాష్ట్రలో జరగనున్న స్కూల్ గేమ్స్ పోటీలలో రోషన్‌జమీర్ ఆంధ్రప్రదేశ్‌కు ప్రాతినిధ్యం వహిస్తాడని తెలిపారు. కళాశాల కార్యదర్శి, గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి, ప్రిన్సిపల్ నాగిరెడ్డి, వైస్‌ప్రిన్సిపల్ ఏ.వెంకటశివ, వ్యాయామ అధ్యాపకుడు ఎం.వినీల్, అధ్యాపకులు జమీర్‌ను అభినందించారు.

వికసిత భారత్‌పై ప్రజలకు అవగాహన

నాదెండ్ల: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 17 సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు అందేలా చూడాలని తహశీల్దార్ నాంపల్లి నాగమల్లేశ్వరరావు చెప్పారు. నాదెండ్ల, చిరుమామిళ్ళ గ్రామాల్లో శుక్రవారం వికసిత్ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 10 గంటల సమయంలో మండల పరిషత్ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో మండల స్థాయి అధికారులతో పాటూ లబ్దిదారులు హాజరయ్యారు. కార్యక్రమంలో ఎంపీపీ తలతోటి రాణి, సర్పంచ్‌లు నాగలక్ష్మి, సింగారెడ్డి లక్ష్మీ, ఎంపీడీవో షేక్ జాకీర్‌హుస్సేన్, ఎంఈవో ఆంజనేయులు, ఏవో హరిప్రసాద్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సూర్యతేజ, పంచాయతీ కార్యదర్శులు, బ్యాంకు అధికారులు, వివిధ శాఖల అధికారులు బీజేపీ జిల్లా కార్యదర్శి కస్తూరి వెంకటేశ్వర్లు, ఆరా శివకోటిరెడ్డి, నెల్లూరు రంజిత్, పిన్నింటి నాగేశ్వరరావు, సాయికిరణ్‌రెడ్డి పాల్గొన్నారు.

ఇలా దాటితే.. ప్రమాదమే!



సాతులూరులో పట్టాలు దాటుతున్న చిన్నారులు

గుంటూరు-గుంతకల్లు రైల్వే లైను డబ్లింగ్ పనులు జరుగుతున్న నేపథ్యంలో శుక్రవారం నుంచి మూడు రోజుల పాటూ సాతులూరు వద్ద రైల్వే గేటును అధికారులు మూసివేశారు. ఇప్పటికే రైల్వే శాఖ అధికారులు బోర్డు పెట్టారు. అయితే చందవరం నుంచి సాతులూరు గేటు మీదుగా నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. సాతులూరు, నరసరావుపేటలోని విద్యాలయాలకు చెందిన బస్సులు ఉదయం, సాయంత్రం వేళల్లో విద్యార్థులను తీసుకుని ప్రయాణిస్తుంటాయి. ప్రస్తుతం గేటు మూసివేయటంతో తల్లిదండ్రులు తమ పిల్లలను తీసుకుని ప్రమాదమని తెలిసినా రైల్వే గేటు దాటి పట్టాల మీదుగా రాకపోకలు సాగిస్తున్నారు. ఆ సమయంలో ఏదైనా రైలు వస్తే ప్రమాదం జరిగే అవకాశం లేకపోలేదు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రత్యామ్నాయ మార్గంలో రాకపోకలు చేసేలా చూడాలని అధికారులు సూచిస్తున్నారు.

-నాదెండ్ల

అమరజీవి పోరాట స్ఫూర్తి ఆదర్శనీయం



అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు



నరసరావుపేటలో జరిగిన పోటీల్లో విజేతలైన విద్యార్థినికి బహుమతి అందజేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి, ఆర్యవైశ్య నాయకులు

పొట్టి శ్రీరాములు వర్ధంతికి ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే గోపిరెడ్డి

నరసరావుపేట: అమరజీవి పొట్టి శ్రీరాములు పోరాట స్ఫూర్తిని నేటి యువతరం ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. పొట్టి శ్రీరాములు సేవా సమితి ఆధ్వర్యంలో శివుని బొమ్మ ఐలాండ్ అమరజీవి విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన 71వ వర్ధంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై పార్టీ నేతలతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు శ్రీరాములు చేసిన ప్రాణత్యాగం నిరుపమానమైందన్నారు. విద్యార్థులకు నిర్వహించిన వక్తృత్వపు పోటీలో విజేతలైన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. పొడా చైర్మన్ మిట్టపల్లి రమేష్, రైస్‌మిల్లర్ల అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఊర భాస్కరరావు, సేవా సమితి అధ్యక్ష, కార్యదర్శులు మిరియాల నరహరిరావు, కట్టమూరి ఆంజనేయులు, కోశాధికారి కొత్తూరి కిషోర్ బాబు, జిల్లా, పట్టణ ఆర్యవైశ్య సంఘాల అధ్యక్షులు అడ్డగిరి ద్వారకా వాసు, కొత్తూరి కోటేశ్వరరావు, పట్టణ ఆర్యవైశ్య సంఘ కార్యదర్శి గాదంశెట్టి రాంబాబు, మేళ్లచెర్వు ఆంజనేయులు, మద్ది రామ బ్రహ్మానందరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

వినుకొండలో...

వినుకొండ(నూజెండ్ల): అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమాన్ని పట్టణంలో వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పాల్గొని నరసరావుపేట రోడ్డులోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పట్టణ, మండలాల కన్వీనర్లు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, మార్కెట్ యార్డు చైర్మన్‌లు, వైస్ ఎంపీపీలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వార్డు కౌన్సిలర్లు, నియోజకవర్గ వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అదేవిధంగా వినుకొండ వాసవీక్లబ్స్, ఆర్యవైశ్య సంఘ సభ్యులతో కలిసి మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు పట్టణంలోని పాత మార్కెట్ వద్ద ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

చిలకలూరిపేట: తెలుగు ప్రజల ఆత్మగౌరవ నినాద స్వరం అమరజీవి పొట్టి శ్రీరాములు అని..రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో పొట్టి శ్రీరాములు స్మారక చిహ్నాలు ఏర్పాటుకు కృషి చేస్తానని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు చెప్పారు. పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు వర్ధంతిని శుక్రవారం నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాజేష్‌నాయుడు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం వల్లనే ఆంధ్రరాష్ట్రం ఏర్పడిందని చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ బూత్ కన్వీనర్ల నియోజకవర్గ అధ్యక్షుడు విడదల గోపీనాథ్, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, వైస్ చైర్మన్లు వలేటి వెంకటేశ్వరరావు, కొలిశెట్టి శ్రీనివాసరావు, రాష్ట్ర ముస్లిం కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ దరియావలి, పార్టీ పట్టణ అధ్యక్షులు క్లస్టర్ -1 పఠాన్ తలహాఖాన్, క్లస్టర్ -2 విడదల కమలేంద్ర, నాదెండ్ల జెడ్పీటీసీ సభ్యుడు కాట్రగడ్డ మస్తాన్‌రావు, కౌన్సిలర్లు, పార్టీ వివిధ విభాగాల నాయకులు పాల్గొన్నారు.



పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న సమన్వయకర్త రాజేష్‌నాయుడు



రొంపిచర్లలో పూలమాలలు వేసి నివాళి అర్పిస్తున్న దృశ్యం

రొంపిచర్ల : మండలంలో శుక్రవారం అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతిని నిర్వహించారు. మండల కేంద్రమైన రొంపిచర్లలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు వర్ధంతిని జరిగాయి. పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం నాయకులు, గ్రామ పెద్దలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశంలో భాషా సంయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు శ్రీరాములు ఎంతో కృషి చేశారన్నారు. ఆయన ప్రాణత్యాగం వలనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిందన్నారు.

కొండాయపాలెంలో పంట కోత ప్రయోగం

ఈపూరు: మండలంలోని కొండాయపాలెం గ్రామంలో వ్యవసాయాధికారులు పంట కోత ప్రయోగాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన రైతు శాకమూరి రమేష్ వరి పొలంలో పంట కోత ప్రయోగం నిర్వహించగా ఎకరాకు సుమారు 36 బస్తాల దిగుబడి వస్తుందని అంచనా వేయడం జరిగింది. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా వ్యవసాయ కార్యాలయ ఏఎస్‌వో టి.మధుసూదనరావు పాల్గొని పంట కోత ప్రయోగాన్ని పర్యవేక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పంట కోత ప్రయోగం చేయగా దిగుబడి ఆశాజనకంగా ఉందని తెలియజేశారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి ఆర్. రామారావు, వీఏఏ వి.గణేష్, రైతులు పాల్గొన్నారు.